# Eenadu




సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ ఛైర్మన్ ఘంటా చక్రపాణి

## టీఎస్‌పీఎస్సీ ద్వారానే అన్ని ఉద్యోగాల భర్తీ

- **ఆచార్య ఘంటా చక్రపాణి వెల్లడి**

కరీంనగర్, న్యూస్‌టుడే: టీఎస్‌పీఎస్సీ ద్వారానే అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని కమిషన్ ఛైర్మన్ ఘంటా చక్రపాణి తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు బోయినపల్లి వెంకటరామారావు 97వ జయంతి సభలో ఆయన స్మారకోపన్యాసం చేశారు. “ఉమ్మడి రాష్ట్రంలో ఏపీపీఎస్సీని నీరుగార్చి ప్రత్యేక బోర్డులు, సొసైటీల ద్వారా ఉద్యోగాల భర్తీ చేసే కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను టీఎస్‌పీఎస్సీ ద్వారానే భర్తీ చేయాలని నిర్ణయించారు. సింగరేణి, విద్యుత్తు, వైద్య విధాన పరిషత్, డీఎస్సీలు, అన్ని సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల పోస్టులు రాష్ట్ర పీఎస్సీ ద్వారానే భర్తీ చేస్తున్నాం. ఇస్తామన్న లక్ష ఉద్యోగాలు ఏవి చాలా మంది ప్రశ్నిస్తున్నారు. వచ్చే డిసెంబరు నాటికి రాష్ట్రంలో 25 వేల ఉద్యోగాలు భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. మా నియమకాలపై ఒక్క ఫిర్యాదు లేదు. రాబోయే రోజుల్లో వెటర్నరీ, వ్యవసాయ విస్తారణాధికారులు, గురుకులాలకు సంబంధించిన 5,500 పోస్టులు, జనవరిలో 10 వేల డీఎస్సీ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇక్కడి విధానాలను అమలు చేస్తున్నారు. గ్రూప్-2లో ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకొనేవారితో కలిపి ఏడు లక్షల మంది పరీక్షలు రాసే అవకాశం ఉంది” అని చక్రపాణి పేర్కొన్నారు.